

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 31 జూలై 2024 11పేజీలు





# గ్రామాల్లో మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి

- ముఖ్యమంత్రి ప్రకటనతో ఆశావాహుల్లో ఉత్సాహం
- ఓటర్ జాబితాపై మొదలైన కసరత్తు
- రిజర్వేషన్లపై లేని స్పష్టత

**సూర్య కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. స్థానిక సంస్థల్లో భాగంగా గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం ఈ సంవత్సరం జనవరి చివరిలో ముగిసింది.నాటినుండి గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతుంది. వీటితో పాటుగా ఎంపిటిసి ,జడ్పిటిసి పదవీకాలం గత జూన్ నెలలో ముగియడంతో అక్కడ కూడా ప్రత్యేక అధికారుల నియామకం జరిగింది. గ్రామ పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత తెలియజేయడంతో గ్రామాల్లో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం సంతరించుకుంది.అందులో భాగంగా ఓటర్ జాబితాకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఆగస్టు రెండో వారం లోగా ఓటర్ జాబితాను విడుదల చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులకు నూతనోత్సాహం కలుగుతుంది. మరోవైపు గతంలో మాదిరిగానే రిజర్వేషన్లు కొనసాగుతాయని పలువురు ఆశవాహులు అభిప్రాయపడుతున్నారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా మార్పులు చేసే అవకాశం లేకపోలేదు. కాగా ఇన్ని రోజులుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగితున్న గ్రామ పంచాయతీలకు త్వరలోనే ఎన్నికలు జరగడంతో గ్రామంలో ఎన్నికల సందడి మొదలైంది.



## ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా

# కట్టుదిట్టమైన చర్యలు..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఫిర్యాదుల నమోదుకు 18005995459 టోల్ ఫ్రీ నెంబర్‌తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ మాఫీ
- ప్రతి కుటుంబం ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ నుంచి రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెండు విడుదల లో కలిపి జిల్లాలో మొత్తం 42 వేల 965 మంది రైతులకు 271 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ (మిగతా 2లో)

# ప్రభుత్వ డాక్టర్‌పై దుండగుల దాడి

- తలకు, చేతికి తీవ్ర గాయాలు
- చికిత్స కోసం కరీంనగర్‌కు తరలింపు



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహేందర్ పై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి గాయపరిచారు. మంగళవారం సాయంత్రం ఆసుపత్రిలో తమ విధులు ముగించుకొని పెద్దపెల్లిలో ఉంటున్న తన నివాసానికి వెళ్తున్న మార్గమధ్యలో బూరుగుపల్లి వద్ద డాక్టర్ మహేందర్ కారు ఆపి దుండగులు దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో డాక్టర్ మహేందర్ కు తలకు, (మిగతా 2లో)

## రాజన్నకు అగ్గిపెట్టేలో

# ఇమిడే చీర బహుమానం

2లో

**సూర్య వేములవాడ**





# ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

జరిగిన 29 వేల 725 రైతులలో దాదాపు 85% మేర రుణాలు రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు తమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 13 వేలకు పైగా రైతులకు 122 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.



రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్- 2 డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు సమావేశము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తేది: 24.07.2024 నుండి 30.07.2024 వరకు నిర్వహించబడిన ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు కార్యక్రమము మంగళవారం కరీంనగర్ - 2 డిపోలో నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ టౌన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. వరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల ప్రయాణమాధ్యమాలు వున్నప్పటికీ ఆర్టీసీలో ప్రయాణమంటే ఒక నమ్మకమని అటువంటి నమ్మకం ద్విగుణీకృతం చేయాలంటే డ్రైవర్లు ప్రమాద రహిత సర్వీసు నిర్వర్తించిన డ్రైవర్లను ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా మత్తు పానియములు స్వీకరించి డ్యూటీలు నిర్వర్తిం చరాదని, డ్రైవంగ్ సమయములో సెల్ఫోన్ వాడరాదని, సెల్ఫోన్ వల్ల మనకు తెలియకుండానే మన ఏకాగ్రతకు భంగం కలిగి ప్రమాదాలు జరిగే అవకాశాలు వుంటాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రమాద రహిత సర్వీసు నిర్వర్తించిన డ్రైవర్లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత మాట్లాడుతూ అత్యధిక ప్రమాద రహిత సర్వీసు కలిగియున్న ప్రభాకర్, హుజురాబాద్ డిపో, అంజయ్య, కరీంనగర్ - 1 డిపో , అల్తాఫ్ హుస్సేన్, కరీంనగర్ - 2 డిపో, ప్రమాద రహిత సర్వీసు కలిగి వుండి రీజియన్ స్థాయిలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్తావములలో నిలిచారని. వీరికి శాలువతో సత్కరించి ప్రసంసా పత్రమును అందజేశారు. వీరితోపాటు 11 డిపోల నుండి డిపోకు ముగ్గురు చొప్పున 33 మంది డ్రైవర్లకు ప్రమాద రహిత సర్వీసు



చేసినందుకు గాను శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రము అందజేశారు. ఇట్టి డ్రైవర్లు ప్రమాద రహిత సర్వీసు నిర్వర్తించుటలో తమ వంతు సహకారము



అందించినమెకానిక్లు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లకు అభివందనలు తెలియజేశారు. ప్రమాద రహిత వారోత్సవాల కాలంలో ఒక్క ప్రమాదం కూడా జరుగకుండా డ్రైవింగ్ చేసిన డ్రైవర్ సోదరులకు అభివందనలు తెలుపుతూ, రామన్న కాలంలో కూడా ఇలాగే ప్రమాద రహితంగా డ్రైవింగ్ చేసి రీజియన్ జీరో ఆక్సిడెంట్ రీజియన్ గా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్, డిప్యూటీ రీజనల్ మేనేజర్( ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి, డిపో మేనేజర్, కరీంనగర్ -1 డిపో ఐ. విజయమాధురి, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, కరీంనగర్ బస్ స్టేషన్ జి. సురేశ్ సూపర్వైజర్లు తిరుపతి, విజయలక్ష్మి, వజీర్, వీరస్వామి ,వెల్ఫేర్ బోర్డు మెంబర్లు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి లేనిదే సృష్టి మనుగడ లేదు

**- పురాణం మహేశ్వర శర్మ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రశస్తమైన ప్రకృతి సకల శక్తులకు ఆలంబన అని శక్తి లేనిదే సృష్టి మనుగడ లేదని వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. మంగళవారం కరీంనగర్ జ్యోతినగర్లోని గోలీ అశోక్కుమార్ రెసిడేన్సీలో అమ్మవారి చరణ పూజ, నవగ్రహా పూజ, కలశ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు శక్తి నిత్యత్వం ప్రకృతికి సర్వదా నూతనత్వాన్ని ఆపాధిస్తుందన్నారు. ప్రకృతిని పరమాత్మ రూపంగా మనం ఆరాధిస్తున్నమన్నారు. ఆషాడమాసం ఆదిశక్తి వైభవ విన్యాసానికి సంకేతమన్నారు. ఆషాడంలో ఆడబిడ్డగా జగదంబను తమ ఇంటికి పసుపుబొట్టు పేరిట ఆహ్వానించి చీరసారెల్ని సమర్పిస్తారన్నారు. ఈ పూజల్లో గోలీ అశోక్కుమార్, శ్రీవాణి, కృష్ణవేణి, సుగుణ దేవిలతో పాటు మహిళ భక్తులు పాల్గోన్నారు.





# సీజినల్ వ్యాధుల పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య సెంటినరీ కాలనీ**

సీజినల్ వ్యాధుల పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలని సూపరిండెంట్ సురేష్, ఎంపీఓ కాటం భాస్కర్ లు అన్నారు. కమాన్పూర్ మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు ఎఫ్ఏ లకు సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శులకు వర్ష కాలంలో వచ్చే సీజినల్ వ్యాధుల పట్ల అందరు అప్రమత్తం గా ఉండాలి అని, శానిటేషన్ అన్ని ప్రదేశాలలో జరిగే లాగా చూడాలని, వాటర్ ట్యాంక్స్ శుభ్రంగా ఉండేలాగా చూసుకోవాలి అని, టాక్స్ కలెక్షన్ ఆన్లైన్ ఎంట్రీ చేయాలి అని, అలాగే ఈజీఎస్ వర్క్ పై సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఏపీఓ లావణ్య, పంచాయతీ కార్యదర్శులు అమినా బాను, ప్రసాద్, శంకర్, రామ్మోహన్, సాయి శ్రీ, అమల,ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, రవి, రాజయ్య, సతీష్, లక్ష్మణ్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీనివాస్, సుమన్ పాల్గోన్నారు.

# చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలి..

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- శాంతినగర్ లో అంగన్వాడి కేంద్రం పరిశీలన**

**సూర్య కొత్తపల్లి**



అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కొత్తపల్లి మండలం చింతకుంట లోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో వాల్ పెయింటింగ్స్ ను తిలకించారు. పెయింటింగ్ చాలా చక్కగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అధికారులకు సూచించారు. మారిన సిలబస్ దృష్ట్యా ఆటపాటలు, టీచింగ్, లెర్నింగ్ కాన్సెప్ట్ తో వాల్ పెయింటింగ్స్ వేయించాలని పేర్కొన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాల రూపురేఖలు మొత్తం మార్చాలని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నకు అగ్గిపెట్టే లో ఇమిడే చీర బహుమానం

**సూర్య వేములవాడ**

సిరిసిల్ల చేనేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నల్ల విజయ్ కుమార్ అగ్గిపెట్టేలో ఇమిడే శాలువా, చీరను తాను స్వయంగా నేసి శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి బహుకరించుటకు ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ డాక్టర్ పై దుండగుల దాడి

**(మొదటి పేజీ తరువాయి)**

చేతికి తీవ్ర గాయాలయ్యాయి. అతనితోపాటు కారులో ప్రయాణిస్తున్న మహేష్, మధు మరో ఇద్దరిపై దాడి చేయగా గాయాలైనట్లు తెలిసింది. సమాచారం తెలిసిన కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ యాదవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి దుండగుల ను ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# బీసీ రుణాలను మంజూరు చేయాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు హామీ ఇచ్చిన విధంగా బీసీ రుణాలను తక్షణమే మంజూరు చేసి బీసీలను ఆదుకోవాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి మండల కేంద్రంలోని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు చాలీచాలని వేతనాలతో జీవితాలను గడుపుతున్నారని తక్షణమే బీసీలను ఆదుకునే విధంగా బీసీ రుణాలను మంజూరు చేసి ఇచ్చిన హామీలను చిత్తశుద్ధిని నెరవేర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి.ఆర్ .ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో స్వాదార్ హోమ్ సందర్శణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్వాదార్ హోమ్ ను సందర్శించారు. స్వాదార్ హోం లో ఉన్న వారితో ముచ్చటించారు. యుక్త వయసులో చదువుపై శ్రద్ధ వహించి క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేయాలి, కాని ఆకర్షణకు లోనై ప్రేమ పేరుతో జీవితాలను, బంగారం లాంటి భవిష్యత్తును నాశనం తీసుకోవద్దని సూచించారు. విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా ఉపాధ్యాయులకు, మిత్రులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని అలా తెలియజేయక ుండా ఉంటే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, స్వాధార్ హోం సిబ్బంది పాల్గొన్నారు.





సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

## - జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



**సూర్య జగిత్యాల**

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ కీలకమైందని,ఆ దశ లో విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.మంగళ వారం జిల్లా కేంద్రంలోని అర్ కే రెసిడెన్సీలో నవ్య గర్ల్స్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో ప్రారంభ్ 24 ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంకు మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకార మవుతుందని సూచిం చారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే మత్తు బానిస అవుతా రని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరూ మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలన్నారు. యువత మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకొంటాయన్నారు. ఉన్నత విద్య కోసం వెళ్లేందుకు ఇంటర్మీడియట్ కోర్స్ కీలకమని,ఈ దశలో విద్యార్థి చేసే కృషి,ఉన్నత స్థానాలకు ఎదగాలనే పట్టుదల వారిని జీవితంలో ఏ స్థానంలో స్థిర పడాలో నిర్ణయిస్తుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,వివిధ రకాల నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిపిల పెండింగ్ బిల్లులు ఇప్పించాలని ఎంపిడిఓకు మాజీ సర్పంచ్ల వినతి

**సూర్య వెల్గటూర్**



గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే ఇప్పించాలని కోరుతూ ఎంపిడిఓ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల్లో చేపట్టిన వివిధ అబివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు నెలల తరబడి అందక మాజీ సర్పంచ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు అన్నారు. గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే మా కుటుంబాలు రోడ్డున పడతాయని వినతిపత్రం లో పేర్కొన్నారు. గ్రామాల్లో గత ప్రభుత్వ ఆదేశానుసారం వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాలు, రైతు వేదికలు,గ్రామ పంచాయతీ భవనాలు, డంపింగ్ యార్డ్లు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్యం, క్రీడా ప్రాంగణాల,రైతు వేదికలు, మన ఊరు-మన బడి ఏర్పాటు తదితర పనులు చేపట్టడం జరిగిందని.ఆయా పనులకు ప్రభుత్వం నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో సర్పంచ్లు లక్షల రూపాయలు అప్పులు చేసి పనులు పూర్తి చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గత, ప్రస్తుత ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో జాప్యం చేయడం సరికాదని సర్పంచ్ లు అన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ లు కొమ్ము రాం బాబు (కొత్త పేట)గంగుల నగేష్ (పైడిపల్లి) చల్లూరి రూపరాణి రాంచెందర్ గౌడ్(స్థంభం పల్లి)ద్యావనపల్లి లక్ష్మి ఎల్లయ్య(తాళ్ళ కొత్తపేట) కొప్పుల విద్యాసాగర్(కుమ్మరిపల్లి)మెతుకు స్వరూప స్వామి(గొడిశెలపేట) నక్క మౌనిక రవితేజ(కోటిలింగాల)బోడకుంటి రమేష్ (రాజక్కపల్లి)రామిల్ల లావణ్య సనీల్(చెగ్యం) మూగల సత్యం లు ఉన్నారు.

## రైతుని మహారాజుని చేసిన ప్రభుత్వం కాంగ్రెస్

### -మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో రైతులని మహారాజులను చేసినది కాంగ్రెస్ ప్రభుత్వం అని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమంలో జ్యోతి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. రైతు పక్షపాతి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ వారి వెన్నంటి ఉంటామని జ్యోతి అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి మాట నిలుపుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చైర్పర్సన్ అన్నారు.

## గడువులోగా సిఎంఆర్ చెల్లించండి

### -రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన విధానంలో సీఎంఆర్ ధాన్యాన్ని ప్రభు త్వానికి తిరిగి చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ రాంబాబు అన్నారు.మంగళవారం రైస్ మిల్లల తో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికిగాను సిఎంఆర్ బకాయిల చెల్లింపుపై రైస్ మిల్లర్లను తీవ్రంగా హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. బకాయిల చెల్లింపు పై పౌరసరఫరాల శాఖ అధికారులు రైస్ మిల్లర్లపై నిరంతరం కార్యచరణ చేపట్టి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

## రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

**సూర్య -కోరుట్ల**



రైతు వేదికలో రుణమాఫీ సంబరాలను మంగళవారం నిర్వహించారు. అయిలాపూర్ రైతువేదిక లో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ రెండవ విడత లాంచనంగా ప్రారంభించారు. అలాగే లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు . రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరిపారు. భూమి కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ వర్తిస్తుంది అన్నారు. ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు మాత్రమే వర్తిస్తుంది అని ఈ పథకం.12 డిసెంబర్2018 తర్వాత మంజూరైన, 9 డిసెంబర్ 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది అని అన్నారు. రెండు లక్షల కంటే రుణం ఎక్కువ ఉంటుందో ఆ రైతులు రెండు లక్షల పైబడి ఉన్నా వారు రుణాన్ని మొదట బ్యాంక్ కు చెల్లించాలి ఆ తర్వాత అర్హత గల రెండు లక్షల మొత్తాన్ని రైతు కుటుంబీకుల రుణ ఖాతాలకు బదిలీ చేస్తార నీ తెలిపారు. మండలంలో రెండవ విడత 968 మంది లబ్ధిదారులు ఉన్నారని వ్యవసాయాధికారి నాగమణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మమత రైతులు, పాల్గొన్నారు.

## బోనమెత్తిన పాఠశాల విద్యార్థులు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొత్త పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో , గత సోమ వారం నుండి వారం రోజుల పాటు నిర్వహించిన శిక్షా సప్తహ్ కార్యక్రమాలు, విన్యాసాలతో పలువురిని ఆకట్టుకున్నాయి, ఆషాఢ మాసం సందర్భంగా పిల్లలకు గోరింటాకు సంబరాల చేస్తూ అనంతరం బోనాల మహోత్సవం ను పాఠశాలలో మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ అలాగే పిఎం పోషన్ తిథి బోజన్ లో భాగంగా నేడు కొత్త పేట తాజా మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు విద్యార్థులకు అరటి పళ్ళు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానో పాద్యా యురాలు సూర్య కుమారి,ఉపాధ్యాయులు శ్రీనివాస్, తిరుపతి,యాదయ్య,అంగన్ వాడి ఉపాధ్యాయురాలు రమాదేవి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల సేవాదళ్ ఆధ్వర్యంలో రక్త దానం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుమలత అనే పేషంట్ అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న సహదేవ్ మరియు శ్రీనివాస్ లు తమ రక్తాన్ని దానం చేశారు.అదేవిధంగా పట్టణంలోని శివసాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మి కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం అని తెలుపగా విషయం తెలుసుకున్న శివ,అజయ్ లు తమ రక్తాన్ని దానం చేశారు.అలాగే పట్టణంలోని హర్ష సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కృప అనే వృద్ధురాలికి రక్తం అవసరం అవ్వగా మామిడిపల్లి శ్రీకాంత్ తన ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా రక్త దానం చేసిన వారిని హాస్పిటల్ సిబ్బంది, రోగి బంధువులు వారిని అభినందించారు.

## మున్సిపల్ సిబ్బందిపై కమిషనర్ కు ఫిర్యాదు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని వైకుంఠధామంలో ప్రజల యొక్క అవసరాలను తీర్చడంలో మున్సిపల్ సిబ్బంది విఫలమయ్యారని,సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ పట్టణానికి చెందిన బ్రహ్మయ్య అనే నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వర్తించేందుకు తీసుకెళ్లగా,వైకుంఠధామంలో అందరికీ సరైన వసతులు కల్పించాలని మున్సిపల్ సిబ్బందికి ముందస్తు సమాచారం అందజేసినప్పటికీ,ఎవరు పట్టించుకోకపోవడంతో అంత్యక్రియలకు వెళ్లిన కులస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి పట్ల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కమిషనర్కు ఫిర్యాదు చేశారు.ప్రజలకు వైకుంఠధామం ల కనీస వసతులు కరువయ్యాయని,సిబ్బంది పాలకులపై సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకుంట ధామమ్ లో వెంటనే ప్రజలకు అవసరమయ్యే వసతులు కల్పించాలని కమిషనర్ చిరంజీవికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార,వ్యాయామాలతోనే ఆరోగ్యం

### -డా. బాస రత్నశ్రీ

**సూర్య జగిత్యాల**



పౌష్టికఆహారం, క్రమంతప్పని వ్యాయామాలతో ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవచ్చని జగిత్యాలకు చెందిన ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు బాస రత్నశ్రీ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు పిసిఓఎస్ పైన మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి సక్రమంగా కాకపోవడానికి కారణాలు వివరించారు. జంక్ ఫుడ్ ను మానివేసి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. పీసిఓఎస్ సమస్య యువతులు, టీనేజ్ బాలికల్లో అధికం గా ఉంటుందని అన్నారు. హార్మోన్స్ అసమతౌల్య నివారణకోసం తీసుకోవలసిన జాగ్రత్తలు స్లైడ్ షో ద్వారా రత్నశ్రీ వివరించారు. ప్రిన్సిపాల్ ఆలియామక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ తిరుపతిరెడ్డి,అధ్యాపకులు సమీనా, రుమాన, శ్రీలత, శిల్ప, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఎఫ్.యల్.హెచ్.ఎంను సన్మానించిన యం.ఈ.వో

**సూర్య కోరుట్ల**



టి.జి.యు.ఎస్ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు లెఫ్ట్ ఓవర్ వెకెన్సీలో ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం. గా కోరుట్ల పట్టణ యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి స్కూల్ కు పదోన్నతి పై జాయిన్ అయిన శుభ సందర్భంగా కోరుట్ల మండల విద్యాశాఖాధికారి గంగుల నరేషం, ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని, రెట్టింపైన ఉత్సాహం తో పని చేసి కోరుట్ల మండలాన్ని జిల్లాలో ఆదర్శవంతంగా నిలిపేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 31 జూలై 2024



# బడ్జెటులో బిసిలకు కాంగ్రెస్ మొండిచేయి

## -రూ.9వేల కోట్లిచ్చి రేవంత్ రేవంత్ రెడ్డి అన్యాయం..
## -కలెక్టరేటు ఎదుట బిజెపి నిరసన..

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఆచరణ సాధ్యంకానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కామారెడ్డి సభలో కాంగ్రెస్ ఇచ్చిన బిసి డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేటు ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ, తెలంగాణా ప్రజలను దొంగ హామీలతో మభ్య పెట్టిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలో కొనసాగే అర్హత లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటులో సైతం బీసీలకు కేవలం రూ.9వేల2వందలకోట్లు మాత్రమే కేటాయించి అవమానించిందని ఆరోపించారు. 42శాతానికి బిసి రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని, రూ.50వేల కోట్లు బడ్జెటులో కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోకి వచ్చిన ఆర్నెళ్ళలోపే కులగణన చేసి, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు బిసిలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గొల్లకురుమలకు వందరోజుల్లోనే రెండవదశ గొర్రెల పంపిణీకి సంబంధించి రూ.రెండులక్షలు లబ్ధిదారుని ఖాతాలో జమచేస్తామని, మొదటి అసెంబ్లీ సెషనులోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతి రావుపూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వశాఖ ఏర్పాటు, అన్ని బీసీకులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు, యువతకు చిరు వ్యాపారాలు, ఉన్నత విద్యకోసం వడ్డీ, పూచికత్తు లేకుండా రూ.పది లక్షల రుణాల హామీ దేవుదెరుగని ఎద్దేవా చేశారు. కులగణనపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా గళమెత్తుతామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శిలారపు పర్వతాలు, బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి, మేరుగు హనుమంతు గౌడ్, ఆరుముళ్ళ పోశం, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, కందుల పోశం, ఈర్ల శంకర్, గుర్ల సతీష్, గాదాసి సతీష్, కుక్క వంశీ, సోదాబాబు, పిట్ట భాస్కర్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

**-మాజీ ఎంపిపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థినిలు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాల్వ శ్రీరాం పూర్ మాజీ ఎంపిపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మాజీ ఎంపిపీ గోపగోని సారయ్య గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూ 15 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిపీ సారయ్య గౌడ్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు స్థాయిని మించి ఉండడంతో విద్యార్థులకు క్లాస్ రూమ్స్ కు, పడుకోవడానికి ఇబ్బంది అవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ,జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలపై అదనపు గదులకు రూ 15 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా రూ 10 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. పాఠశాల ఇబ్బందులు తెలుసుకొని నిధులు మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు మాదాసి సతీష్, బంగారు రమేష్, పొట్యాల మొండయ్య, కాసర్ల మల్లారెడ్డి, జింక ఎల్లేష్, తాండ్ర సురేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర గోశాలపై విచారణ జరిపించాలి

**సూర్య సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీలోని మున్సిపల్ నర్సరీ ప్రక్కన నిర్వహిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర గోశాలపై విచారణ జరిపించాలని పట్టణానికి చెందిన టిఆర్ఎస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఎస్సై శ్రావణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. గోవులను రక్షించాల్సిన నిర్వాహకులు గోశాల నుండి గోవులను ఉచితంగా రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం ఇవ్వాల్సి ఉండగా గోవులను అమ్ముకుంటున్నారని అనుమానం కలుగుతుందని , గోశాల నిర్వహణపై విచారణ జరిపించాలని ఎస్ఐకి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు

## పేరపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పే ర పల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. కులవివక్షపై పలువురు మాట్లాడడం జరిగింది. గ్రామాల్లో అంటరాని తనం కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అంబటి కనకయ్య హాజరయ్యారు .కార్యక్రమానికి కమాన్ పూర్ ఎం పి ఓ భాస్కర్, ఎంపీడీవో సూపరిటెండెంట్ మునిగంటి సురేష్, ఆర్ఐ గౌతమ్, ఎస్ఐ బాలాజీ, రహీం, సెక్రెటరీ సాయిశ్రీ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారి ఏ.మాధురి, తాజా మాజీ సర్పంచ్ అన్నపూర్ణ, అశోక్, మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి, మానవవికాస వేదిక జిల్లా అధ్యక్షులు జూల మోహన్, కళాకారుడు రవి వర్మ, టీ కుట్ల తిరుపతి, ఎరుకల రాజయ్య, సునీల్, తదితరులు హాజరయ్యారు.

## భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని మంథని ఆర్డీవో హనుమా నాయక్ ని లద్నాపూర్ గ్రామస్తులు కోరారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంబంధించి 283 మిస్సయిన కొంత మంది భూ నిర్వాసితులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమావేశం దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథనిలోని ఆర్డీఓ ఆఫీస్ లో మంథని ఆర్డీవో , ఆర్ అండ్ ఆర్ భూ నిర్వాసితులతో, సింగరేణి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్యాకేజీ సంబంధించిన పలు విషయాలపై మాట్లాడడం జరిగింది. నిర్వాసితుల సమస్యలు సింగరేణి అధికారుల విషయాలు అడిగి తెలుసుకుని త్వరలోనే కలెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని విధాలా నష్టపోయిన నిర్వాసితులకు న్యాయం చేస్తామని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంబంధించిన ఈ విషయాల పై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని, 283 మంది కుటుంబాలకు మిస్ అయిన కొంతమందికి పూర్తిస్థాయిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేయాలని మంథని ఆర్ డి ఓ కి భూనిర్వాసితులు వినతి పత్రం అందజేశారు.

## విధులను కట్టుదిట్టంగా నిర్వర్తించండి

**-అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య-గోదావరిఖని**



రెవెన్యూ అధికారులు, సిబ్బంది తమ విధులను కట్టుదిట్టంగా నిర్వర్తిస్తూ ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు, భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి తదితర అంశాల పై అధికారులతో రివ్యూ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బంది విధులు, కార్యాలయాల రికార్డులు, పెండింగ్ ధరణి దరఖాస్తులు, ప్రజావాణి, సీఎంఓ కార్యాలయ దరఖాస్తులు, మెసేజ్ ల ద్వారా జారీ చేసే వివిధ సర్టిఫికెట్లు మొదలగు అంశాల వివరాలను అదనపు కలెక్టర్ స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలతో మమేకం కావాలని వారి సమస్యలను ఓపికతో విని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖా స్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, జీఎల్ఎం, డేటా కరెక్షన్, టిఎం 33 మొదలగు దరఖాస్తుల పరిష్కారానికి ఆయన పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమం, సీఎం కార్యాలయం నుంచి వచ్చే దరఖా స్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయ సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. మీ-సేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సర్టిఫికెట్లను వీలైనంత త్వరగా జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్సిటీ
## కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

**సూర్య మంథని**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ (బి.ఏ/ బీకాం/ బీఎస్సీ) కోర్సుల్లో 2024 - 25 విద్యా సంవత్సర ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ చేయడమైనదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ప్రిన్సిపల్ ఎండీ తాహీర్ హుస్సేన్ మరియు కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయా కోర్సుల్లో ప్రవేశాలకు ఆగస్టు 18 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను www.braouonline. in, www. braou.ac.in వెబ్ సైట్ ద్వారా పొందవచ్చునని అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని, డిగ్రీ 2015-16 నుండి 2023- 24 వరకు అడ్మిషన్ పొంది ఫీజు సకాలంలో చెల్లించని వారు కూడా ఆగస్టు 18 వ తేదీ లోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలియజేశారు. పూర్తి వివరాలకు అధ్యయన కేంద్రంలో లేదా చరవాణి నెంబర్ 7382929649 లో సంప్రదించాలని వారు తెలియజేశారు.

## రెండవ రైతు రుణమాఫీ నిధులు విడుదల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రెండవ రైతు రుణమాఫీ నిధులు విడుదలైనట్లు మంగళవారం మండల వ్యవసాయ అధికారి నాగార్జున తెలిపారు. రెండవ విడుతలో భాగంగా రుణమాఫీ ద్వారా శ్రీరాంపూర్ 106, ఎదులపూర్ 46, రాతుపల్లి 44, పెగడపల్లి 272, మడిపల్లి 127, గంగారం 101, మిర్జంపేట్ 57, కిష్టంపేట్ 53, మొట్లపల్లి 32, తారుపల్లి 58, మల్యాల 50, పందిళ్ళ 73, పెద్దంపేట్ 65, వెన్నంపల్లి 96, మంగపేట్ 50, కూనారం 107, జాఫర్ ఖాన్ పేట్ 14 మందికి ఒక లక్ష నుండి ఒక లక్ష 50 వేల వరకు రుణ మాఫీ అయినట్లు ఏఓ నాగార్జున వివరించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో మొత్తం 1123 మంది రైతులకు రూ 10 కోట్ల 75 లక్షలు లబ్ది చేకూరనుందని మండల వ్యవసాయాధికారి డి నాగార్జున తెలిపారు.రెండు విడుతలు కలిపి మండలంలో 3912 రైతు కుటుంబాలకు రూ 23 కోట్ల 71లక్షల రూపాయలు రుణమాఫీ కావడం జరిగిందని ఆయన తెలిపారు.రుణమాఫీ లబ్దిదారులు వెంటనే బ్యాంక్ మేనేజర్ ను కలిసి,పంట రుణం రెన్యువల్ చేసుకొని రుణమాఫీ అమౌంట్ ను తీసుకోగలరని తెలిపారు.

# బీసీల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు ... హామీల పట్ల నిర్లక్ష్యం

## -బిజెపి అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నెట్టు శ్రీశైలం

**సూర్య, కరీంనగర్ టౌన్**



రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఇటీవల ప్రకటించిన బడ్జెట్ లో బీసీలకు కేవలం 9,200 కోట్లు కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందని , బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నెట్టు శ్రీశైలం అన్నారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని, బడ్జెట్లో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీవ్ర అన్యాయం మోసాన్ని నిరసిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ మంగళవారం రోజున కరీంనగర్లోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో మేనిపోస్టులో బీసీ కులగనన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి విద్యా ఉద్యోగ రంగాలలో 20 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు పెంచకుండానే వెళ్ళామని చూస్తుందని , బీసీ సమాజం అంతా ఈ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ ను పూర్తిగా అటకెక్కిచ్చిందన్నారు. బీసీల సమస్యల పట్ల, కామారెడ్డి డిక్లరేషన్ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. బిజెపి ఆధ్వర్యంలో బీసీల సమస్యల పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు 50వేల కోట్లు అవసరమైతే 9,200కోట్లుమాత్రమే కేటాయించి , రాష్ట్ర జనాభాలో 50% ఉన్న బీసీ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని , హామీలు డిక్లరేషన్ కు అవసరమైన 50 వేల కోట్ల నిధులు కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు వినపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి భోగ విజయభాస్కర్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడిచెర్ల రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాంగోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, వంగల పవన్ కుమార్ పెద్దపల్లి జితేందర్, కొలిపాక శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి నాంపల్లి శ్రీనివాస్ వాసాల రమేష్, వేముల చంద్రశేఖర్, కళ్లెం వాసుదేవ రెడ్డి ,బొంతల కళ్యాణ్ చంద్ర, కటకం లోకేష్, అలివేలుసమ్మిరెడ్డి,పుప్పాల రఘు, రంగు భాస్కరాచారి, వాసాల రమేష్, బండి మల్లయ్య యాదవ్, గుంజేటి శివకుమార్, శివరాజ్, గర్దాస్ సతీష్, కలికోట మోహన్. మల్లికార్జున్, నడిగూడ కుమార్, మహేష్ ఎర్రోజ్ లక్ష్మణ్. గంట సంపత్, రాగి సత్యనారాయణ. హరిప్రసాద్. మాసం గణేష్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, గొడుగు వినోద్, రవియాదవ్, కైలాస నవీన్, దేవిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### - సిఐటీయు అనుబంధం

**సూర్య, వీణవంక**



నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు అనుబంధం నాయకులు తెలిపారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను, కార్మిక నాయకులను ముందస్తుగా వీణవంక పోలీసులు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల తరబడి పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరిని పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కార సాధనకై ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు, దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం తరలి వెళున్న సందర్భంలో, ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం వల్ల సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఏదైతే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గత ఆరు నెలలుగా పంచాయతీరాజ్ మంత్రి సీతక్క కి, కమిషనర్ కీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో గత్యంతర పరిస్థితులలో రాష్ట్ర యూనియన్ పోరాటానికి పిలుపునిచ్చిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయనట్లు అయితే మరో సమ్మె పోరాటానికి కూడా పూనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపి యూనియన్ జిల్లా మెంబర్ కండే సదయ్య, జిల్లా మెంబర్ కదం కిషన్ రావు, మండల ప్రెసిడెంట్ మహంకాళి కొమురయ్య, మండల్ కో కన్వీనర్ దాసారపు వెంకటేష్, అంబాల సదయ్య, జిపి కార్మికులు పాల్గొన్నారు.

## లక్ష న్నర రుణ మాఫీతో 7లక్షల మంది రైతులకు లబ్ది

### - మాజీ ఎమ్మెల్యే ఆరేపెల్లి మోహన్

**సూర్య, కరీంనగర్ టౌన్**



వరంగల్ రైతు డిక్లరేషన్ వేదికగా రెండు లక్షల రుణమాఫీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష న్నర లోపు రుణాలు మాఫీ ప్రారంభించిన సందర్భంగా నగరంలోని 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి ఆధ్వర్యంలో మారుతినగర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జోనల్ ఇన్చార్జి మాచర్ల ప్రసాద్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ కుమార్ తదితరులు హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభి షేకం చేయడంతో పాటు, టపాసులు కాల్చి, డివిజన్ వాసులకు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరెపెల్లి మోహన్ గారు మాట్లాడుతూ దాదాపు 7వేల కోట్ల రూపాయలు కేటాయించి నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించిన లక్ష న్నర రుణాల మాఫీతో 7లక్షల మంది రైతులు లబ్ది పొందనున్నారని, ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృషించనుందని, గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసి వారు మాత్రం లాభ పడ్డారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి బాబు, నాయకులు మహమ్మద్ అమీర్, వంగల విద్యాసాగర్, కీర్తి కుమార్, మాదాసు శ్రీనివాస్, రాజశేఖర్, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వంర్యంలో వైద్యులు డాక్టర్ తులసిదాస్ టేకుర్తి మోడల్ స్కూల్ పాఠశాలలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు,దోమల ద్వారా వచ్చే వ్యాధులపై పూర్తిగా వివరించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య వ్యాధులపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్స్, వ్యక్తిగత పరిశుభ్రత మొదలగు వాటి గురించి విద్యార్థులకు వివరించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీరు నిలవ లేకుండా కూలర్లు, డబ్బాలు, కొబ్బరి బొండాలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందులో సీతంపేట పల్లె దావఖానా డాక్టర్ కళ్యాణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఏ ఎన్ ఎం లు, ఆశాలు పాల్గొన్నారు.

## రుణమాఫీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్ లో గల రైతు వేదికలో మంగళవారం జరిగిన రుణమాఫీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం లక్ష యాభై వేల రూపాయల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మిడిదొడ్డి రాజు, ఎండి. అఫ్సర్, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, లంకదాసరి లావణ్య, సమ్మెట సంపత్, సదానందం, నేరేళ్ళ మహేందర్ గౌడ్, తాళ్ళపల్లి రమేష్, బండారి సదానందం, సొల్లు థశరథం, కుమార స్వామి, వినోద్ రెడ్డి, ఐలయ్య, సదానందం, ఉడుత ప్రణయ్, పుల్ల రాధ, సొల్లు సునిత, యండి. తౌసిఫ్, గంటా కిరణ్ రెడ్డి, ఎర్ర నాగరాజు, గడ్డం రాఘువేంద్ర, సందీప్ రెడ్డి, ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, పెరుమాండ్ల బిక్షపతిపాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### -మానకొండూర్ సీఐ సదన్ కుమార్

**సూర్య, మానకొండూర్ :**



మానకొండూరు మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవంటూ మానకొండూర్ అక్రమ ఇసుక రవాణా దారులను మానకొం డూరు సిఐ సదన్ కుమార్ హెచ్చరించారు. మానకొండూరు మండల కేంద్రంలో సిఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణాపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేసి డ్రైవర్ కు లైసెన్స్, సాండ్ టాక్స్ పాత్రలు, వాహన దస్తావేజులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానేరు పరివాహక గ్రామాల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.సాండ్ టాక్స్ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేయకూడదన్నారు. మైనర్లకు ట్రాక్టర్లు ఇస్తూ నడిపిస్తున్నట్లు వారి దృష్టికి వచ్చిందని మైనర్లకు ట్రాక్టర్లు ఇస్తే వారితో పాటు ట్రాక్టర్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## వేతనాల పెంపు పట్ల సీఎంకు పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్**

సారధి కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సారధి కళాకారులు సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల ఫ్లెక్సీ కి మంగళవారం రాత్రి పాలాభిషేకం నిర్వహించారు. తమ వేతనాలను 25 వేల నుండి 31 వేల కి పెంచడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు వడ్లకొండ అనిల్ కుమార్, శనిగరం బాబ్జి, రావుల తిరుపతి, ఆవునూరి కోమల తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఫలపంచామృతాభి షేకం

**సూర్య, కొత్తపల్లి**



కృతికా నక్షత్రం సందర్భంగా మంగళవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన శ్రీ వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ ధర్మాధికారి వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఫ్యాన్లు అందచేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రుక్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో రూ. 10,000 విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లను దాత లయన్ జిల్లా 320జి అడ్మినిస్ట్రేటర్ లయన్ ఎంఎల్ఎన్ రెడ్డి సహకారంతో అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎంఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వాటి కొరకు చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తన వంతు పాత్ర పోషిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, ఎస్విడిజి మోర భద్రేశం, సెక్రటరీ మామిడి రాజేష్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు కిషోర్ , ప్రోగ్రాం చైర్మన్ లయన్ పెద్ది లక్ష్మికాంతం, కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, లయన్ సభ్యులు దూస రాము, తాటిపెల్లి శివకుమార్, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, శ్రీధర్, సురేందర్, శ్రీవాణి, శారద, ఉమాదేవి, మల్లికార్జున్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో డ్రై డే కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో డ్రై డే కార్యక్రమం మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పురపాలక సంఘ 3వ వార్డు కౌన్సిలర్ మక్కపల్లి కుమార స్వామి, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జరీనా, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ వాహనాల నిర్వహణ బాధ్యతాయుతంగా ఉండాలి

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## -జిల్లాలోని పోలీస్ వాహనాల డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



పోలీస్ వాహనాన్ని చూస్తేనే పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా వాహనాల నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు అన్నారు.మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ పోలీస్ అధికారుల వాహనాల డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విధి నిర్వహణతో పాటించవలసిన అంశాలపై దిశ నిర్దేశం చేశారు.డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ అందరికి ఆదర్శంగా ఉండాలని, పోలీస్ వాహనాన్ని సొంత వాహనం లా చూసుకుంటూ నిర్వహణ చేయాలనే అన్నారు.పోలీస్ ఉద్యోగం అత్యవసర సేవలలో ముఖ్యమైనది కాబట్టి డ్రైవర్లంతా అధికారులు సూచించిన విధంగా సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ముందు ండాలని కోరారు.డ్రైవర్లంతా వాహనాలలో ఇంజన్ ఆయిల్ మొదలుకొని, స్పేర్ పార్టులు, వాహనాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, ఎప్పట కప్పుడు సర్వీసింగ్ చేయించడం లాంటి విషయాలలో జాగ్రత్తలు పాటిస్తూ వాహనాన్ని కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. అత్యవసర సమయాలలో పోలీసులు సంఘటనా స్థలాలకు త్వరగా వెళ్లే క్రమంలో డ్రైవర్ల బాధ్యత చాలా ముఖ్యమని అందుకే ప్రతి ఒక్కరి కంటి చూపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలోని అన్ని పోలీస్ వాహనాల డ్రైవర్లకు ఎల్.వి ప్రసాద్ కంటి వైద్యశాల సిరిసిల్ల వారి సహకారంతో వైద్య పరీక్షలు చెయిస్తున్నామని తెలిపారు. వైద్య పరీక్షలలో లోపం ఉన్న వారికి అవసరమైన చికిత్స తీసుకునేలా సూచనలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను కండిషన్ లో ఉంచుతూ, నిర్వహణ సక్రమంగా ఉన్న వాహనాలను గుర్తించి సంబంధిత డ్రైవర్లను ఎస్పీ అభినందించి ప్రసంశ పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఆర్.ఐ మాధుకర్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, వేములవాడ**



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు.. ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూమ్ ను పరిశీలి ంచారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఏఎన్ఎంలు, కార్మికులు ఆశా వర్కర్ల అరెస్టులు

## -ప్రభుత్వ తీరుపై ఏఐటీయూసీ పక్షాన నిరసన

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ గ్రామం ఆర్అండ్ఆర్కాల నీ, మల్లారం గ్రామ పంచాయితీ కార్మికులను, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లను అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్ట్ చేయడం పట్ల మంగళవారం ఏఐటీయూసీ రాజన్న సిరి సిల్ల జిల్లా పక్షాన ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూగత బీఆరెస్, బీజేపీ ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన డిమాండ్స్ లను మరిచి పోయాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించు కుంటే ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా గ్రామపంచాయతీ కార్మికులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అక్రమ అరెస్టులు ఆపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని,బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీసీలకు గాడిద గుడ్డు ఇచ్చిందని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నంద్యాడాపు వెంక టేష్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించారని అందులో ఓబీసీలకు నిధు లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని,తీరా రాష్ట్ర బడ్జెట్లో ఓబీసీ ఊస ఎత్తక పోవడం సిగ్గుచేటుగా పేర్కొంటూ భారతీయ జనతా పార్టీ ఓబిసి సెల్ ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని అందుకై42 శాతం బడ్జెట్లో నిధులు కేటాయించాలని,లేని యెడల చలో కామారెడ్డి ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్,అల్లాడి రమేష్,వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శులు గుండెల్లి వేణుగోపాల్,రాజం ప్రకాష్ యాదవ్, పార్లమెంట్ కో కన్వీనర్ ఆదేపు రవీందర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు,సిరికొండ శ్రీనివాస్,బిజెపి జిల్లా కార్యదర్శిలు బూర శేఖర్ గౌడ్,మీస సంజీవ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం లక్ష్మీ,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్,బిజెపి మండల అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు,అంజా గౌడ్,వెన్నమనేని శ్రీధర్ రావు,దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎన్ సుచరిత

**సూర్య రాజన్న సిరిసిల్ల**



పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కరీంనగర్ ఆర్టీ సీ రీజినల్ మేనేజర్ ఎన్ సుచరిత అన్నారు మంగళవారం ఆమె సిరి సిల్ల ఆర్టిసి బస్సు డిపోను సంద ర్శించారు ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటిన సుచరిత ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చేపట్టిన ప్రమాద రహిత వారోత్సవల్లో భాగంగా మంగళ వారం సిరిసిల్ల డిపోలో జరిగిన కార్యక్రమంలో ఎం బి ఐ వంశీధర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ విధులు నిర్వర్తించాలని కోరారు. లక్షలాది మంది ప్రయాణికుల ప్రాణాలు ఆర్టీసీ డ్రైవర్ల చేతుల్లో ఉంటాయని కాబట్టి డ్రైవర్లు మరింత బాధ్యతతో విధిని నిర్వహించాలని కోరారు. ఈ సందర్భం గా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు గణపతి, మోహన్,బాలరాజులను ఎం వి ఐ సన్మానించారు.అంతకుముందు లక్ష్యే లక్ష కార్యక్రమంలో భాగం గా ఆర్టీసీ సిబ్బందికి నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి డిపో మేనేజర్ ఏ ప్రకాష్ రావు బహుమతులు అందజేశారు.కార్యక్రమం లో డిపో మేనేజర్ ప్రకాష్ రావు, సూపరేండెంట్లు నక్క శ్రీనివాస్,వేణు హెడ్ గార్డ్ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రాజమౌళి, రామకృష్ణ,సేఫ్టీ వార్డెన్ రాంరెడ్డి,వెల్ఫేర్ కమిటీ మెంబెర్స్ నర్సింహులు,మల్లేష్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### కళాకారుల ఆధ్వర్యంలో

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల పెరిగిన వేతనాలు జమ చేయడానికి హర్షిస్తూ సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాంస్కృతిక కళాకారులకు 30% పిఆర్సితో వేతనా లు పెంచుతూ రెండు నెలల వేతనాన్ని అకౌంట్ లో జమ చేయడాన్ని హర్షిస్తూ సంబరాలు నిర్వహించారు.గత ప్రభుత్వం కళాకారులకు ప్రతినెల 24000 ఇస్తుండగా ప్రస్తుత ప్రభుత్వం 32 వేలకు పెస్తూ అకౌంట్ లో జమ చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి సారధి కళాకారుడు ఎడ్ల శ్రీధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డీ, కళాకారులు శ్రీరాముల రామచంద్రం,గడ్డం దేవయ్య,గడ్డం శ్రీనివాస్,పొత్తూరి రాజు, వంతడ్పుల ఝాన్సీ,గుగ్గిళ్ల పర్షు రాములు, వంతడ్పుల గణేశ్,పూదూరి సంజీవ్,కిన్నెర శ్రీలత, అనుముల శిరీష ,అంతడ్పుల లావణ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలి రవీందర్,కళాకారు లు ఆకునూరి దేవయ్య,కమ్మరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సత్తయ్య కుటుంబానికి అండగా ఉంటాం

## -బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

**సూర్య కోనరావుపేట**



అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న తాళ్లపల్లి సత్తయ్య కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని బిజెపి జిల్లా అధ్య క్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని సత్తయ్య కుటుంబాన్ని బీజేపీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. తక్షణ సహాయంగా పంపిన రూ.10 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, గోపాడి సురేందర్ రావు,మార్త సత్తయ్య, శీలంరాజు ,రామచంద్రం,వెంకటేష్, రవి,తిరుపతి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆయామ్మను ఢీ కొట్టిన బైక్

## -తీవ్ర గాయాలు..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా స్వరూపకు మంగళవారం గుర్తుతెలియని పల్సర్ బైకు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు స్పందించి 108 లో ఆస్పత్రికి తరలించారు. ఢీ కొట్టిన పల్సర్ బైకు కరీంనగర్ నుండి వేముల వాడకు పోతున్నట్లు స్థానికులు తెలిపారు.

# మానవులు పుణ్య కార్యాలు చేయాలి

## - పూజ్యశ్రీ యజ్ఞానంద స్వామి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో మంగళవారం శివ నగర్ శివాలయంలో సాయంత్రం భగవత్ గీత,భజ గోవిందలపై పూజ్యశ్రీ యజ్ఞానంద స్వామి ప్రవచనాలు ప్రబోధిస్తున్నారు.మానవునికి శైవ,బాల్య, కౌమార, యవ్వన,వృద్ధాప్య దశ లుంటాయని పేర్కొన్నారు.వీటిని ఎవరు తప్పించుకోరని,చివరకు మరణం తథ్యం అని అన్నారు.అందుకే మనం జీవిస్తున్న కాలంలోనే పుణ్య కర్మలు చేయాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో సజ్జనము శ్రీనివాస్,సిరిపురం కృష్ణ,కోడం నారాయణ, లకావత్ మోతీలాల్,నల్ల సత్యనారాయణ,మెరుగు మల్లేశం,కమలాకర్, గజ్జెల్లి రామచంద్రం,దార్ణం అరుణ,నర్సింలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవడమే కేటీఆర్ చేసిన పాపమా?

- బతుకమ్మ చీరల ఆర్డర్ ఇవ్వడమే నేరమా?
- నేతన్నలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే శాపమా?
- వస్త్ర పరిశ్రమ జాక్ నేతలు ఆలోచించాలి
- రాజకీయ దురుద్దేశంతో కేటీఆర్ పై విమర్శలు మానుకోవాలి
- కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి వ్యాఖ్యలతోనే బతుకమ్మ చీరల ఆర్డర్ నిలిపివేత
- వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోంచి గట్టెక్కడానికి నిరంతరం కృషి చేస్తున్న కేటీఆర్
-బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్డర్లు ఇప్పించడమే స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన పాపమా అని బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమకు చెందిన కొంతమంది నాయకులు సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత అయిన కేటీఆర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. వస్త్ర పరిశ్రమపై కనీస అవగాహన లేని వ్యక్తులు కూడా తమ నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పవర్లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి బతుకమ్మ చీరలు ఇతర ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా, తిఫ్ట్ పథకం, యారన్ సబ్సిడీ, నేతన్న బీమా, చేనేత పింఛన్ ఇలాంటి కార్యక్రమాల ద్వారా నేతన్నల సంక్షేమం కోసం,వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేయడమే కేటీఆర్ చేసిన నేరమా అని ఆయన ధ్వజమెత్తారు. నిజంగా కేటీఆర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ఏమీ చేయలేదని ఒక్కసారి గుండెపై చేయి వేసుకొని విమర్శలు గుప్పిస్తున్న వారు చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై మాట్లాడుతున్న నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు నేత కార్మికులు ఒక్కసారి ఆత్మ విమర్శన చేసుకొని మాట్లాడాలని ఆయన కోరారు. వస్త్ర పరిశ్రమ జాక్ ను కొంతమంది రాజకీయాల కోసం వాడుకుం టున్నారని జిందం చక్రపాణి ఆరోపించారు. సిరిసిల్ల ప్రాంతానికి చెందిన కొంతమంది కేకే మహేందర్ రెడ్డి లాంటి కాంగ్రెస్ నాయకులు బతుకమ్మ చీరలు, ప్రభుత్వ ఆర్డర్లతో సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తద్వారా కేటీఆర్ లాభపడ్డారే తప్ప,కార్మికులు ఎవరు కూడా లాభప డలేదని, ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని తప్పుడు నివేదిక ఇవ్వడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు వంటి ప్రభుత్వ పథకాన్ని నిలిపివేసి ఒదన్నారు. ఇతర ప్రభుత్వ ఆర్డర్లను కూడ సిరిసిల్లకు తగ్గించిందన్న విషయాన్ని వస్త్ర పరిశ్రమలోని నాయకులు గుర్తించాలని జిందం చక్రపాణి కోరారు. గతంలో కేకే మహేందర్ రెడ్డి బతుకమ్మ చీరలతో ఇంకెంతకాలం దొబ్బి తింటా రని మాట్లాడిన సంగతి గుర్తు చేశారు. అయినప్పటికీ వస్త్ర పరిశ్రమ వ్యాపారులు, నాయకులు ఇంకా కెకె మహేందర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకుల చుట్టూ తిరుగుతూ, వారి నెత్తిన పెట్టుకొని ఊరేగుతున్నారని విమర్శిం చారు. బి ఆర్ ఎస్ పార్టీ పైన కేటీఆర్ పైన ఉన్న రాజకీయ కక్షతో కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారన్న ఆయన, బిఆర్ఎస్ పార్టీని,కేటీఆర్ ను నిందించేలా కొంతమంది స్వార్ధ రాజకీయాలతో వస్త్ర పరిశ్రమ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా శిబిరంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడు కేటీఆర్ ప్రత్యక్షంగా దీక్షలో పాల్గొనలేకపోయినా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభం వల్ల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి,వస్త్ర పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నాడని చక్రపాణి వెల్లడించారు. ఈ ప్రాంతం పట్ల అవగాహన కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రుల ద్వారా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా కృషి చేస్తున్నారని, అందులో భాగంగా అసెంబ్లీలో కూడా మాట్లాడడం జరిగిందన్న విషయాన్ని అందరూ గమనించాలని కోరారు. ఎంతో ప్రణాళికతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకో వడానికి కృషి చేసిన కేటీఆర్, ఎలాంటి పరిస్థితులు వచ్చినా సిరిసిల్ల వస్త్ర పరిశ్రవ ఎను కార్మికులను కాపాడుకునేలా పోరాటం చేయడ ానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ నాయ ుకులతో పాటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రముఖులతో ఎప్పటికప్పుడు కేటీఆర్ ప్రస్తుత పరిస్థితిల పట్ల సమీక్షిస్తూ ఉన్నాడని చక్రపాణి వెల్లడించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు దార్ల సందీప్,మున్సిపల్ కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మా చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరు

## - ఇచ్చిన మాట నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## - రుణమాఫీ మంచి కార్యక్రమం.. - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

తమ చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరని, నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చి తీరుతుందని, ఇందుకు నిదర్శనం రెండు లక్షల రుణమాఫీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందని, నేడు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో నిధులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు శాసనసభ సభ్యులు , రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ రెండో విడత విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ అనే నిరూపించేందుకు రైతు రుణమాఫీ కార్యక్రమంలో మలి విడత





కింద 1,50,000 వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ నిధులను ఈ రోజు విడుదల చేస్తున్నామని అన్నారు.

### రుణమాఫీ మంచి కార్యక్రమం..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా రుణమాఫీ పథకం అమలు చేస్తుందని ఇది మంచి కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ లక్షన్నరలోపు రుణమాఫీ విడుదల కార్యక్రమం లో భాగంగా అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. దీనికి సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 18510 మంది రైతుల ఖాతాల్లో 173.33 కోట్లు లక్షన్నర రుణమాఫీ కోసం జమ చేసిందని తెలిపారు. రుణమాఫీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపడుతున్నదని పేర్కొన్నారు. రైతులు మళ్లీ పంట రుణాలు తీసుకొని పంటల సాగు చేపట్టాలని సూచించారు. రైతుల మరింత ఆర్థిక అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

### ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ అమలు

**సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రైతును రాజు చేయడం లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. రైతును రాజు చేయడం లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. అనంతరం పలువురు రైతులకు జిల్లా కలెక్టర్ రుణమాఫీకి సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, ఎల్ డి ఎం ఆంజనేయులు, కేడీసీసీబీ బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండవ విడత రుణమాఫీ 116 కోట్లు.

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రెండవ విడతలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులకు 116 కోట్ల రుణమాఫీ జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న 23 వేల 785 మంది రైతుల ఖాతాల్లో 167 కోట్ల నలభై ఎనిమిది లక్షలు ప్రభుత్వం గతంలో జమ చేసిందని అన్నారు. నేడు లక్షన్నర వరకు ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధులు విడుదల చేస్తుందన్న కలెక్టర్,రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండో విడత క్రింద 11 వేల 915 మంది రైతులకు సంబంధించి 116 కోట్ల రుణాలు మాఫీ కానున్నాయని తెలిపారు.రెండవ విడతలో రైతు రుణమాఫీ జరిగిన లబ్ధిదా రుల బ్యాంకు రుణాలను రెన్యువల్ చేసుకుని రుణమాఫీ సొమ్మును వారి సేవింగ్స్ ఖాతాలలో జమ చేయాలని, దీనికోసం బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు రుణ మాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ ఎల్డీ ఎం మల్లికార్జున్ వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు రైతులు ప్రజా ప్రతినిధులు వ్యవ సాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెండవ విడత 19623 మంది రైతుల రుణమాఫీ

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమం లో 19623 మంది రైతులకు 163 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రుణమాఫీ రెండవ విడత కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడారు. మొదటి విడతగా 206 కోట్ల 21 లక్షలు రైతు రుణమాఫీ మొత్తాన్ని అందించామని, కేవలం ఒక్క బ్యాంకుకు సంబంధించి పలు కారణాల వల్ల ఒక కోటి రూపాయల రుణమాఫీ ఆగిపోయిందన్నారు. సమస్యలు ఉంటే గ్రీవెన్స్ సెల్ ద్వారా పరిష్కారం చేస్తున్నామని, లక్ష యాభై వేల రూపాయల రుణాలను ఇప్పుడు క్లియర్ చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎవరైనా రుణమాఫీ జరగకపోతే వారు తమకు రుణం ఇచ్చిన బ్యాంకుకు వెళ్లి వ్యవసాయ శాఖ అధికారులను కలిసి సమస్య పరిష్కరించుకోవచ్చునని కలెక్టర్ సూచించారు. బ్యాంకులు తమకు నిర్దేశించిన విధంగా రైతు రుణాలను 100% తిరిగి రెన్యువల్ చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఇప్పటివరకు బ్యాంకులు రుణాల రెన్యువల్లు నిర్దేశించిన స్థాయిలో పూర్తి చేయలేదని త్వరిత గతిన నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని వాణి, జిల్లా సహకార అధికారి రఘువరన్, ఎల్ జి ఎం రామ్ కుమార్, వివిధ బ్యాంకుల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రోడ్లపై పడిన చెట్లను తీసే నాధుడే లేడా?

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సీతంపేట నుండి సిరిసేడుకు వెళ్లే రహదారికి అడ్డంగా చెట్లు విరిగి ఆ రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న చోద్యం చూస్తున్నట్లు చూస్తున్నారే కానీ ఇప్పటివరకు ఆ చెట్లను తీసే నాధుడే కరువయ్యాడు. రహదారికి అడ్డంగా పడిన చెట్ల వలన ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నా పట్టించుకునే వారు లేరు. గ్రామ సర్పంచులు ఎంపీటీసీల పదవీకాలం పూర్తి అయ్యి, గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్న వారు పేరుకు మాత్రమే ఉన్నట్లు వ్యవహరించడం బాధాకరం. కనీసం గ్రామాలను సందర్శించే పంచాయతీ సెక్రటరీలు సైతం అధికారుల దృష్టికి తీసుకెళ్లకపోవడం దురదృష్టకరం. ఇకనైనా అధికార యంత్రాంగం మేలుకొని రహదారులపై నేలకొరిగిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన తీసి వేయించి, అకాల వర్షాల వలన మండల ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తగిన సమాచారాన్ని సహాయ సహకారాలను అందించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# తొమ్మిదవ రోజుకు చేరిన దీక్ష.. కలెక్టరేట్ ముందు కార్మికుల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఏడు నెలలుగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వస్త్ర పరిశ్రమ జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు తొమ్మిదో రోజుకు చేరాయి. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో నేడు కార్మికులు చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు.ఒకవైపు సంక్షోభం... మరోవైపు కార్మికుల ఆత్మహత్యలతో సిరిసిల్ల ప్రశ్నార్థకంగా మారిందని వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్ లేక అనేక ఆటు పోట్లు ఎదుర్కొంటుందని వెంటనే ప్రభుత్వం స్పందించి పరిశ్రమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరాయి. ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం మరోవైపు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల నేత కార్మికులు నేసిన చీరలను వక్రీకరించి మాట్లాడడానికి నిరసిస్తూ కార్మికులంతా కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరారు.సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా నుండి బైక్ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు.అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి



పత్రం అందించారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయి ఏడు మాసాల నుండి వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన వాళ్లందరికీ ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు పాల్పడతుంటే ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా రాజకీయ కక్ష సాధింపునకు నేతన్నలను బలి చేస్తున్నారని,గత ప్రభుత్వం అనుసరించిన విధానాల ఫలితంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మొత్తం ప్రభుత్వం పైన ఆధారపడ వలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు.గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వంపై ఆధారపడే వస్త్ర పరిశ్రమ నడుస్తుందని ప్రభుత్వం మారిన వెంటనే గత ప్రభుత్వం కొనసాగించిన పథకాలన్నీ బందు చేసి కార్మికుల ఉపాధి దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమన్నారు.బతుకమ్మ చీరలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మొత్తం బతుకమ్మ చీరలే సిరిసిల్లలో ఉత్పత్తి జరిగనట్లు సూరత్ నుండి కొనుక్కొచ్చి ఇక్కడ తెలంగాణలో పంచినట్టు మాట్లాడడం సరైనది కాదని సిరిసిల్లలో బతుకమ్మ చీరలు ఉత్పత్తి జరిగినది ప్రభుత్వానికి తెలియదా బతుకమ్మ చీరలలో ఏమన్నా అవినీతి జరిగితే ఎంక్వయిరీ చేసి అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోలే తప్ప ఉత్పత్తి చేసినటువంటి నేతన్నల మనోభావాలను దెబ్బతీసే విధంగా,నేతన్నలను అవమానపరిచే విధంగా మాట్లాడడం సిగ్గు చేటన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి 30 వేల కుటుంబాల జీవితాలను ఆగం చేయకుండా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు పవర్ సబ్సిడీ అమలు చేయాలని కోరారు.10 హెచ్పిల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని ఆ పైన ఉన్నవారికి 50 శాతం సబ్సిడీ వర్తింపజేయాలని అందుకై ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాటిపాముల దామోదర్,గాజుల నారాయణ,ఉడుత రవి,వెల్దండి శంకర్,గంగుల శ్రీనివాస్,వేముల దామోదర్,సిరిమల సత్యం, కుమ్మరి కుంట కిషన్,మండల బాలరాజు,బండారి అశోక్,దుడం రమేష్,గోవిందు రాజు,ముసం రమేష్,పంతం రవి,సిరిసిల్ల రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అభివృద్ధికి రూపాయి తేలేని అసమర్థుడు చెన్నమమేని రమేష్ బాబు

**- చెన్నమనేని రమేష్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదు**

**- డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్**

**సూర్య వేములవాడ,**



వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు ఎప్పుడూ పూర్తి చేస్తారని, గత ప్రభుత్వ హాయంలో మంజూరైనా 155 కోట్ల రూపాయలను ఎప్పుడూ విడుదల చేస్తారని మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ప్రశ్నించడంపై కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల(డీసీసీ) జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రమేష్ బాబు వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. వేములవాడ ప్రజలతో తనకు కేవలం ఓట్ల బంధమే కాదు ప్రేగు బంధం ఉందని పెద్ద పెద్ద డైలాగ్ లు కొట్టిన రమేష్ రావు నేడు ఎక్కడ ఉన్నడంటూ ప్రశ్నించారు. ప్రేగు బంధం కాస్త చివరికి ప్లేన్(ఫ్లైట్) బంధమే అయ్యేనా అని, నిజంగా పేగు బంధం విలువ తెలిస్తే నీవు జర్మనీ పోయేవాడివా అంటూ రమేష్ బాబును ఎద్దేవా చేశారు. తమ ప్రియతమ నాయకులు, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గంతో పాటు రాజన్న ఆలయం అభివృద్ధి పథంలో దూసుకువెళు ందని, కానీ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి రాజన్న ఆలయానికి గాని, నియోజకవర్గ అభివృద్ధికి గాని ఒక్క రూపాయి కూడా తేలేని అసమర్థ ఎమ్మెల్యేగా రమేష్ బాబు చరిత్రలో నిలిచాడని, అలాంటి వ్యక్తికి ఇక్కడి అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. ఆయనపై ఎంతో నమ్మకంతో ప్రజలు 3సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజలను, వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసి, గాలి మోటార్ ఎక్కి వెళ్లిన రమేష్ బాబు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఎక్కడో ఉండి వేములవాడ అభివృద్ధిపై మాట్లాడటం సరైంది కాదని, దమ్ముంటే ఇక్కడికి వచ్చి జరుగుతున్న అభివృద్ధిని చూడాలని హితవు పలికారు. గత ఏడాది కాలంగా నియోజకవర్గానికి దూరంగా ఉండి, కేవలం వాట్సప్ యూనివర్సిటీకే పరిమితమై సామాజిక మాధ్యమాల వేదికలుగా, అబద్ధాలు ప్రచారం చేస్తున్న రమేష్ బాబును తన సొంత పార్టీ నాయకులే పట్టించుకోవడం లేదని, ఆయన్ను ఏనాడో ఇక్కడి ప్రజలతో పాటు నాయకులు మర్చిపోయారని గుర్తు చ3శారు. అలాంటి వ్యక్తి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిపై విష ప్రచారం చేసేలా మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా రమేష్ బాబు తన వైఖరిని మార్చుకొని ప్రజా ప్రభుత్వంపై బురదజల్లడం మానుకోవాలని హితబోధ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ అడ్డిక జైపాల్ రెడ్డితో పాటు వేములవాడ రూరల్ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణను ప్రోత్సహించాలి

**సూర్య -కోరుట్ల**



ఇంటింటా ఇన్నోవేటర్ వేదికగా నూతన ఆలోచనలకు ఆహ్వానం పలుకుతూ, గ్రామస్థాయిలో ఇన్నో వేషన్ ఆవిష్కరణ ను ప్రోత్సహి ంచాలని తాసిల్దార్ కిషన్, ఎంపీ డీవో రామకృష్ణ, ఇన్నోవేషన్ డిస్టిక్ కోఆర్డినేటర్ జలెంధర్లు అన్నారు. మంగ౯ళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్నోవేషన్ కార్యక్రమంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా సమస్యలకు పరిష్కారం, (ఇన్నోవేషన్) కొత్త పరికరాలు, యంత్రాలు, కొత్త నమూనా విధానాలు తయారుచేసి వాటి ఆవిష్కర్తలు తమ పేరు, ఆవిష్కరణ పేరు, ఫోన్ నెంబరు ఆవిష్కరణ వివరాలను 100 పదాలతో రాసి, ఆవిష్కరణ ఫోటోలు నాలుగు, ఆవిష్కరణ వీడియో రెండు నిమిషాలు 9100678543 వాట్సాప్ నంబర్ కు పంపాలని తెలిపారు. ఆగస్టు 3 ,2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆవిష్కరణలకు వయసు విద్యతో సంబంధం లేదని, ఉత్తమ ఆవిష్కరణలకు 15వ తేదీన జిల్లా కేంద్రంలో ఎగ్జిబిట్ల ప్రదర్శన, ఎంపికైన ఆవిష్కరణలకు బహుమతులు ఉత్పత్తి మార్కెటింగ్ కు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ ఆవిష్కరణలు మన పరికరాలు ఇల్లు, విద్యాలయాలు, వ్యవసాయం, వంటి ఇతర సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉండాలని ఇప్పటికే ఉన్న వస్తువుల్లో కొన్ని మార్పులు చేసి కొత్త ఆవిష్కరణలు కూడా రూపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏపీవో మమతా,తిరుపతి రావు, ఎంపీవో మహేశ్వర్ రెడ్డి మండల విద్యాధికారి నరేశం, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నాథ భూమయ్య (మనమరాలు )బిడ్డ కుమార్తె ఎడ్ల సౌమ్య (17) అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర మణికంఠ, తుంగ శ్రీకాంత్, కాల్వ శ్రీనివాస్, కర్ర చందు, మామిడి అఖిల్ రాజ్, ప్రశాంత్ పాల్గొన్నారు.



## నెహ్రూ నగర్ ప్రభుత్వం పాఠశాలలో తిథి భోజనం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ పాఠశాలలో పోషణ్ అభియాన్ లో భాగంగా తిథి భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్రధానోపాధ్యాయులు గణేష్ అరటిపండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యాన్ని పాఠశా లలో మరింత పెంచడం కోసం, విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం అందించేందుకు పుట్టినరోజు,వివాహ వార్షికోత్సవం, శుభకార్యాలను పురస్కరించుకొని వారి వారి పేర్లపై పాఠశాలలోని విద్యార్థులకు భోజనం, అల్పాహారము,పాలు, పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వము తిథి భోజనము కార్యక్రమం ద్వారా అనుమతించిందన్నారు. ఈ అవకాశాన్ని వార్డు ప్రజలు, పుర ప్రముఖులు, విద్యాభిమానులు, ఉపాధ్యాయులు విని యోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు ఎస్ సునీత,వాసాల హరిప్రసాద్, జగన్, దివ్య ,కరుణ, చందన తోపాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలకు హెడ్మాస్టర్ పోస్టులు మంజూరు చేయాలి

**సూర్య జగిత్యాల**



తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలల వలే ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలకు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ పోస్టులు మంజూరు చేయాలని పి ఆర్టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనందరావు అన్నారు. మంగళవారం గవర్నమెంట్ హై స్కూల్ కాజీపురా ఉర్దూ మీడియం లో పనిచేయుచున్న రఫీ ఎజాజ్ సోషల్ స్కూల్ అసిస్టెంట్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ టిఆర్టి ద్వారా నింపబడుచున్న ఉర్దూ మీడియం పోస్టులకు రిజర్వు క్యాటగిరి అభ్యర్థులు లేనందున జనరల్ కేటగిరి అభ్యర్థులతో నింపాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఫీ ఎజాజ్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహీం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇండ్ల స్థలాలు కేటాయించాలని అంబేడ్కర్ విగ్రహానికి జర్నలిస్టుల వినతి

**సూర్య జగిత్యాల**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జర్నలిస్టులు మంగళవారం తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదు దశాబ్దాలుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించేందుకు పాలకులు చొరవ చూపేలా వారికి ఆలోచన కలిగించాలని అంబేద్కర్ ను కోరామన్నారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరవేసేలా కృషి చేస్తూ, ప్రజల పక్షాన గొంతుక నిలుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చీటీ శ్రీనివాస్ రావు, కొత్తూరి మహేష్, సిరిసిల్ల శ్రీనివాస్, శశి, రాజేందర్ రెడ్డి, అంజయ్య, జహీర్, జిల్లా సత్యం, బండ స్వామి, వంశీ, కమలాకర్ రెడ్డి, హన్మంతు పటేల్, వేణు తదితరులు పాల్గొన్నారు

## సేవలు అందించిన అధికారులను గౌరవించడం భాధ్యత

**సూర్య,రాయికల్**

గ్రామ ప్రజల కోసం,విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేసి బదిలీపై వెళు న్న పంచాయితీ కార్యదర్శి, ఉపాధ్యాయులను గౌరవించడం బాధ్యతగా భావిస్తున్నామని గ్రామ నాయకులు అన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల్ పంచాయతీ కార్యదర్శి,బ్యాంకు మేనేజర్,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బదిలీ కాగా,పదవి విరమణ పొందిన అంగన్వాడి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవలందించిన అధికారుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో చైర్మన్ మహిపతి రెడ్డి,విడీసీ అధ్యక్షులు విష్ణు,శేఖర్, నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి,సామల్ల వేణు,కడార్ల చంద్రశేఖర్, కనపర్తి శ్రీనివాస్,మండలోజు శ్రీనివాస్,కాటి పెల్లి గంగారెడ్డి, శ్రీనివాస్,లయన్స్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

దేవాలయాల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్టు చేసారు. సిరసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొప్పాపుర్ గ్రామములోని పెద్దమ్మ ఆలయంలో దొంగతనానికి పాల్పడ్డ నిందుతుని పట్టుకొని అరెస్టు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. నిందితుడు. బుద్ధుల యుగేందర్ , దుర్శెడ్ గ్రామానికి చెందిన యుగేందర్ అనే వ్యక్తి కూలీ పనితో పాటుగా వ్యాన్ పైన క్లీనర్ గా పని చేసేవాడు.యుగేందర్ మద్యానికి, జల్సాలకు అలవాటు పడి వృధాగా డబ్బులు ఖర్చు చేసేవాడు. అతడి సంపాదన జల్సాలకు సరిపడక ఎలాగైనా డబ్బులు సంపాదించాలని దొంగతనలకు అలవాటు పడి 2010 సంవత్సరం నుండి 2018 వరకు కరీంనగర్ పట్టణ పరిధిలో వివిధ దొంగతనలు చేయగా పోలీస్ లు పట్టుకుని జైలుకు తరలించడం జరిగిందని, జైలు నుండి వచ్చిన తరువాత జూలై 26న రాత్రి గోరంటాల గ్రామ శివారులో గల



సాయి బాబా గుడిలో, అదే రోజు రోజున రాత్రి బొప్పాపూర్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ గుడిలో దొంగతనాలకు పాల్పడ్డట్లు తెలిపారు. ఇట్టి దొంగతనాలపై ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యిందన్నారు. ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో ఎల్లారెడ్డిపేట సి.ఐ ,ఎస్.ఐ సిబ్బంది తో స్పెషల్ టీంతో ఏర్పాటు చేసినసాంకేతిక పరిజ్ఞానం, సిసి కెమెరాల ఆధారంగాజులై 30 న నిందితుడు మరలా దొంగతనం చేయాలని భావించి బస్సులో కరీంనగర్ నుండి ఎల్లారెడ్డిపేట కు వస్తున్నాడన్న సమాచారం తో ఎల్లారెడ్డిపేట్ బస్టాండ్ లో పోలీసులు కాపు కాసి నిండిడుదిని అదుపులోకి తీసుకొని అతని వద్ద వెయ్యి రూపాయలు, దొంగతనికి ఉపయోగించిన ఐరన్ రాడ్ స్వాధీనం చేసుకోని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. బుద్ధుల యుగేందర్ గతంలో కరీంనగర్ జిల్లాలో 17 కి.పైగా కేసులు ఉన్నాయని, ఈ కేసు త్వరగతిన చేధించడంలో కీలక పాత్ర పోషించిన సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, క్లూస్ టీం ఏ. ఎస్.ఐ శరత్, సిబ్బంది బాబయ్య, రాజేందర్, శ్రీనాథ్ లను డిఎస్పీ అభినందించారు. సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు తమ తమ గ్రామాలలో, వారి పరిసర ప్రాంతాలలో ఎవరైనా కొత్త వ్యక్తుల సంచారం ఉన్నట్లు అయితే అందుకు సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా, డయల్100 కి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సిరసిల్లా డిఎస్పీ తెలియజేయడం జరిగింది. డిఎస్పీ గారి వెంట సి.ఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.



## లద్నాపూర్ గ్రామ భూనిర్వాసితులతో సమావేశం నిర్వహించిన మంథని ఆర్డిఓ హనుమ నాయక్

**సూర్య మంథని**

మంథని మండలం లద్నాపూర్ గ్రామ సింగరేణి భూనిర్వాసితులతో మంథని ఆర్డిఓ హనుమాన్ నాయక్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశములో లద్నాపూర్ భూనిర్వాసితుల తరుపున గ్రామ కమిటీ సభ్యులు వనమా రాంచంద్ రావు మాట్లాడుతూ, (283) మంది భూనిర్వాసితులకు పూర్తి స్థాయిలో ఆర్%ఢ%ఆర్ ప్యాకేజి నష్టపరిహారము మరియు ప్లాట్లు ఇప్పించుటకు గాను ఆర్.డి.ఓ గారిని కోరుతూ వినతి పత్రము సమర్పించినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశమును ఉద్దేశించి మంథని ఆర్.డి.ఓ. మాట్లాడుతూ, ఇట్టి (283) మంది నిర్వాసితులకు సంబందించి గౌరవ హైకోర్టు యందు కేసు పెండిగులో ఉందని, ఇట్టి గృహములకు నష్టపరిహారము మాత్రమే చెల్లించినారని, అవార్డు యందు ఇట్టి నిర్వాసితులకు ఆర్%ఢ%ఆర్ పరిహారములు చెల్లించరాదని అవార్డులో అప్పటి భూసేకరణ అధికారి వ్రాసియున్నారని తెలిపారు. సింగరేణి అధికారులు మాట్లాడుతూ, లద్నాపూర్ నిర్వాసితులు కోరిన క్రమము ఆర్%ఢ%ఆర్ పరిహారములు చెల్లించుటకు నిబందనలు అనుమతించవని, ఒక వేల ఎక్స్-గ్రేషియాకు ఒప్పుకుంటే చెల్లించుటకు అనుమతిస్తే పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపినారు. ఇట్టి కార్యక్రమములో ఎస్ ఓ టు జి ఎం, జి. రఘుపతి, ఏ ఎస్ ఓ.లక్ష్మినారాయణ మరియు జూనియర్ అసిస్టెంట్ శ్యామల మరియు లద్నాపూర్ గ్రామ కమిటీ సభ్యులు వనం రాంచంద్ రావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. తదానంతరం గ్రామస్థులందరూ కలిసి ఆర్.డి.ఓ. కి వినతి పత్రము సమర్పించుచూ, ఆర్%ఢ%ఆర్ ప్యాకేజి మరియు ప్లాట్లు మాత్రమే ఇవ్వడానికి మాత్రమే మేము అంగీకరిస్తాము లేదంటే మీరు తెలిపినట్టు ఎక్స్-గ్రేషియా కు ఒప్పుకోమని తెలియజేసినారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

### - బిసి సంక్షేమ సంఘం డిమాండ్

**సూర్య జగిత్యాల**



కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 48 శాతానికి పెంచుతామన్న హామీ నెరవేర్చాలని, కులగణన చేపట్టి బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. లేదంటే ఎన్నికలను అడ్డుకుంటామని, కులగణనపై ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి యువజన సంఘం కోరుట్ల మండల అధ్యక్షులు భీమనాతి రవికుమార్ బిసి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదురుగట్ల చక్రపాణి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం పంపిణీ

**సూర్య వెల్గటూర్**



పోషకాహారాన్ని అందించేందుకు వెలగటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు మండలంలోని అన్ని పాఠశాలలో మంగళవారం తిథి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎం పోషణ్ మార్గదర్శకళ ప్రకారం పాఠశాలలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఈ కార్యక్రమ నిర్వహణకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు సమాజ భాగస్వామ్యంతో మధ్యాహ్న భోజనంతో పాటు పలు రకాల పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను చిన్నారులకు పంపిణీ చేశారు. వెలగటూర్లో మాజీ జెడ్పిటిసి సభ్యులు దొరిశెట్టి వెంకటయ్య, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, వ్యాపారులు రేణిగుంట ప్రసాద్, బీరెల్లి శ్రీనివాస్, పెద్ది సురేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ వెల్గటూర్ ల ఆధ్వర్యంలో వివిధ రకాల ఆహార పదార్థాలను చిన్నారులకు అందించారు. పోషకాహార విలువలను గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నందయ్య, సిఆర్పి వైద్య వెంకటేష్, లయాన్స్ క్లబ్ అధ్యక్షుడు సిరిపురం తిరుపతి, కార్యదర్శి నోముల వెంకటరెడ్డి, కోశాధికారి గాదాసు రాజేందర్, సభ్యుడు మంచాల ఓదెలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ వినియోగించుకోవాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రతి మంగళ వారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా వచ్చిన సానిటేషన్ సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు శానిటేషన్ బంధించిన సమస్యలు ఉంటే నేరుగా ఆఫీసులో వచ్చి కంప్లైంట్ చేయగలరని కోరారు పట్టణ ప్రజలకు మున్సిపల్ కు సంబంధించి ఏ సమస్య ఉన్నా వచ్చి ప్రతి మంగళవారం ఉదయం 10:30 నుండి 12:30 గంటల వరకు ఫిర్యాదు ఇవ్వవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్ని శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టం అమలుచేయాలి

### - రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులకు గ్రామీణ కూలీలకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ పమెలా సత్పతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కోసం కృషిచేయాలని, అందులో భాగంగానే వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల భృతి చెల్లించాలని, ఆసరా పెన్షన్ మాదిరిగానే 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీలకు 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజు వారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి కూలీల పెండింగ్ బిల్లుల తో పాటు సమ్మర్ అలవెన్స్ వెంటనే విడుదల మున్సిపాలిటీ లలో కూడా ఉపాధి హామీ పథకం అమలు చేయాలని అన్నారు. గ్రామాల్లో చాలా సంవత్సరాలు గా ప్రభుత్వాలు ఇండ్లు మంజూరి చేయకపోవడం వల్ల ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని,అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మించి ఉన్న ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు పంపిణి చేయాలని అన్నారు. ప్రస్తుత పాలకులు వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కూలీ బందు పథకం అమలు చేయాలని,ఎన్నికల గ్యారంటి లలో భాగంగా ఇండ్లు లేని పేదలకు గృహ జ్యోతి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వడమే కాకుండా ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి 6 లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సాగు భూమి లేని వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ భూములను పంపిణి చేయాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పోరాటలు చేస్తామని సృజన్ కుమార్ హేచ్చరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా నాయకులు ఎగుర్ల మల్లేశం, నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి.

### - ఎంఈఓ సురేందర్ కుమార్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పిల్లల్లో అభ్యసన సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని కాల్వశ్రీరాంపూర్ ఎంఈఓ టి. సురేందర్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన మొదటి స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయడంతో పాటు నేషనల్ అచీవ్మెంట్ సర్వే కోసం (న్యాస్) ప్రత్యేక తరగతుల నిర్వహణ ద్వారా పిల్లల్ని సిద్ధం చేయాలని ఎంఈఓ కోరారు. బహుళ తరగతి బోధన తీరు, ప్రయోజనాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. చదువులో వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తమ పాఠశాల పరిధిలోని పిల్లలను ప్రతి సబ్జెక్టులో చదవడం, రాయడం, చతుర్విద ప్రక్రియలో అద్భుతంగా తయారు చేయాలని కోరారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడు అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఆ దిశగా గట్టి ప్రయత్నం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్ కోరారు. అనంతరం లక్ష్మీపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటి గా పని చేస్తూ ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ గా ఎంపికైన ఎం. రవీందర్ కు శాలువా గప్పి ఘనంగా సన్మానించారు. ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్ కుమార్, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్. సునీత, సత్యలక్ష్మి, సత్యనారాయణ, ఆర్పీలు ఈర్ల సమ్మయ్య, గుండ మల్లికార్జున్, పైడిపల్లి సదయ్య, కె స్వప్న, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సీఆర్పీ చంద్ర కళ, పలువురు పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై నిరంతరం పోరాడాలి

## -పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.. -బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్..

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రైతు సమస్యలపై నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపు ఓబిసి డిక్లరేషన్ చేసి, బీసీ కులగణన చేపట్టి, కమిషన్ నివేదిక ఆధారంగా బిసిలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారని, అయినప్పటికీ బీసీ డిక్లరేషనుపై అసెంబ్లీ సమావేశాల్లో ఊసెత్తలేదన్నారు. నిరుద్యోగుల అండదండలతో గద్దెనెక్కి, ఆ తర్వాత నిరుద్యోగుల సమస్యలు మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 1,2,3,4 నోటిఫికషన్లలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లే తప్పా, కొత్తగా భర్తీ చేపట్టలేదని విమర్శించారు. కాంపిటీషన్ పరీక్షలకి కనీస గడువు ఇచ్చి పరీక్ష తేదీని ప్రకటించాల్సి ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ విషయాన్ని విస్మరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రతి గ్రామంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యమవుతున్నాయని, వాటిబారిన పడి యువత పెడదారి పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల కట్టడిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని ఆరోపించారు. బీసీ డిక్లరేషను, రైతు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై ఉద్యమించవలసిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డుస్థాయి నుండి సర్పంచి, ఎంపీటీసీ స్థానాల్లో గట్టిపోటీ ఇచ్చేలా కార్యకర్తలు సన్నద్ధం కావాలనై శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, అసెంబ్లీ ప్రబారీ ఆరుముళ్ళ పోషం, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, నాయకులు తంగేడ రాజేశ్వేర్ రావు, పోల్సని సంపత్ రావు, ఒళ్ళె తిరుపతి, వేల్పుల రమేష్, కందుల సదయ్యా, ముంజ రాజేందర్, పడాల శ్రీనివాస్, గాండ్ల రాజేశం, ఉమేష్, మెండే సతీష్, వెంకటేష్, ఉపేందర్, సబ్బు మల్లయ్య, మల్లేష్, వేణు, రవీందర్, పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

# తిథి భోజనాలను పరిశీలించిన డీఈవో

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషన్ అభియాన్ లో భాగంగా మధ్యాహ్నం పెడుతున్న తిథి భోజనాన్ని మంగళవారం జిల్లా విద్యా శాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు పరిశీలించారు. హుజురాబాద్ పట్టణంలోని జెడ్పీ పిఎస్ సెకండరీ బాలికల పాఠశాలలో దాతలు క్యాస ఉపేందర్ - శోభ, చెల్పూర్ జడ్పి పిఎస్ పాఠశాలలో దాతలు మాజీ ఎంపీపీ ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, శాలపల్లి ఇందిరా నగర్ మాజీ సర్పంచ్ కోడిగుటి శారద ప్రవీణ్ లు పిల్లలకు భోజనం, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ కె. శ్రీనివాస్ రెడ్డి, అనురాధ, తిరుమల, ఈశ్వర్ రెడ్డి, సారయ్య, రాములు, ఆసియా, మారుతి, ప్రసాద్, శోభారాణి, దామోదర చారి, సుధామన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పల్లె పల్లెలో దండోరా జెండా ఆవిష్కరణలో భాగంగా మంగళవారం ఉదయం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి, సింగాపూర్ గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల క్రితం మందకృష్ణ ఎమ్మార్పీఎస్ స్థాపించి పోరాటం చేశాడని, మాదిగలకు బీజేపీ నాయకులు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారం రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ ఇంజ%శీ% వెంకటస్వామి, రొంటాల రాజ్ కమార్, నాయకులు కలవల సంపత్, కలవల వీరస్వామి, మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్, కలవల మల్లయ్య, నమిండ్ల రాజేశ్వర రావు, జీడి రవితేజ, కదిరే రమేష్, దాట్ల ప్రవీణ్, మాజీ సర్పంచ్ ఆరేపల్లి ఎల్లయ్య, మిడిదొడ్డి సురేష్, మిడిదొడ్డి శ్రీనివాస్, మిడిదొడ్డి సుధాకర్, మిడిదొడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ లో ఇటీవల రోడ్డు ప్రమాదం గాయపడిన మర్త సుధాకర్ కు 10వ తరగతి (1998 -1999) బ్యాచ్ క్లాస్ మేట్ లు అందరూ కలిసి రూ.18500/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయిని గంగాధర్, జాబు సతీష్,మేడగోని విజయ్, పిట్టల తిరుపతి, పిడుగు సదయ్య, సాగర్ల రవి, ఎండి.హైమద్, మల్యాల తిరుపతి, పొన్నం రాజు, చాట్ల గట్టయ్య, జంగపల్లి విజయ, గంకిడి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరంతో మహిళ మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన నీలం మధునమ్మ (62)విష జ్వరంతో మృతి చెందింది. నీలం మధునమ్మ కు గత పది రోజుల క్రితం జ్వరం రావడంతో స్థానికంగా చికిత్స పొందిన నయం కాలేదు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించగా సోమవారంవారం రాత్రి మృత్యువాత పడినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పలువురు నాయకులు పరామర్శించారు.

# పెగడపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో తహసిల్దార్ జాహిద్ పాష ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాల న్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరాదని సూచించారు. దళితవాడల్లో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యత తోనే వివక్ష దూరమవు తుంద న్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ స్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నీలిమ, పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, పంచా యతీ కార్యదర్శి అర్నకొండ శంకర్, అంబేద్కర్ సంఘం నాయకులు, సిబ్బం ది, విష్ణు, స్వామి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మౌన దీక్షకు హైదరాబాద్ తరలిన పెన్షనర్లు

**సూర్య, హుజురాబాద్**



పెన్షనర్స్ సమస్యల సాధనకై హైదరా బాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మౌన దీక్షకు హుజురాబాద్ నుండి మంగళవారం పెన్షనర్లు తరలి వెళ్లారు. పెండింగ్ డిఏలను విడుదల చేయాల ని, ఐఆర్ లను విడుదల చేయాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, కట్టా నాగభూషణం చారి, గడ్డం అశోక్, బొంగోని వెంకటయ్య, ఎనమనగండ్ల రామస్వామి, గరిగే చంద్రయ్య, ఎండి. హుస్సేన్, భోగం రాజయ్య, సురేందర్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సూచనలు సలహాలు అందజేసిన మంథని సీఐ బి రాజు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో గల ఆటో డ్రైవర్లతో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు గారు బస్టాండ్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి తగు సూచనలు చేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు పాటించవలసిన జాగ్రత్తలు మరియు వారికి కేటాయించిన ప్రదేశంలో మాత్రమే పార్కింగ్ చేయాలని, రోడ్లమీద ఆటోలు నిలిపి ప్రయాణికులకు మరియు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా ఆటో నెంబర్ ప్లేట్ కనబడే విధంగా ఉండాలని వారికి సూచించడం జరిగింది. ఆటోలో ఎక్కిన ప్రయాణికులతో ముఖ్యంగా మహిళలతో మర్యాదగా ప్రవర్తించాలని వారికి నమ్మకం కలిగేలా వ్యవహరించాలని సూచించడం జరిగింది వారికి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ వారికి చేరవేసే విధంగా వారు కూడా భాగస్వాములు కావాలని మంథని సీఐ బి రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాస్తవాలు వెలికి తీయాలని పోలీసులకు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

ఫోన్ చేసి డబ్బులు అడిగారన్న సంఘటనలో వాస్తవాలు వెలికి తీసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ పోలీసులకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తిప్పరపు సంపత్ ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో తప్పు ఎవరిదని తేలిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాధులో కోరినట్లు ఆయన తెలిపారు.

# బాధ్యతల స్వీకరించిన ఎంపీఓ , సూపర్డెంట్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అధికారుల బదిలీల ప్రక్రియలో భాగంగా కమాన్ పూర్ మండల పర్యవేక్షలు (సూపరేండెంట్ )గా మునిగంటి సురేష్, మండల పంచాయతీ అధికారిగా కాటం. భాస్కర్ లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆ హెూదాల్లో పని చేసిన శేషయ్య సూరి మంథని కి బదిలీపై వెళ్లారు. భాస్కర్ రామగిరి కాలనీ మండల పరిషత్ నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ముదుగంటి సురేష్ పెద్దపల్లిలో డిప్టేషన్ పై గతంలో వెళ్లి,మళ్లీ యధావిధిగా కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో విధుల్లో చేరారు.

# తెలంగాణ రైతులకు మేలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని**



తెలంగాణ రైతులకు మేలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో రెండో విడత రైతు రుణమాఫీ జాబితాను విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ సభలో రైతులకు ఇచ్చిన రూ. 2లక్షల రుణమాఫీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్,ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి నేతృత్వంలో రైతులందరికి రెండు విడతలు రుణమాఫీ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు లక్షా యాభై వేల రూపాయల వరకు రుణమాఫీ చేసుకోవడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా అందరి రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులపై ప్రభుత్వానికి ఉన్న మమకారానికి రూ. 2లక్షల రుణమాఫే నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు లకు కొత్త శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే,మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీంఖాన్, బండారి ప్రసాద్, రేపాక శ్రీకాంత్, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.